నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం 10 ఏప్రిల్ 2025 6 పేజీలు

### జిల్లా కేంద్ర గ్రంథాలయంలో

# డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన కలెక్టర్

## - నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ కోసం కలెక్టర్ ప్రత్యేకంగా రూ. ఐదు లక్షల నిధులను సమకూర్చారు. ఈ నిధులతో ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పారు. దీనిని ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అనేక మంది నిజామాబాద్ జిల్లాకు చెందిన యువతీ యువకులతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా నగరానికి వచ్చి (మిగతా 2లో)



### ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న

# రేషన్ కార్డులను అధికారులు పరిశీలించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది, అధికారులు వెరిఫికేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ధరణీ, ఎల్.ఆర్.ఎస్., రాజీవ్ యువ వికాసం అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్ అధికారులు ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హతల మేరకు ఉన్నతాధికారుల లాగిన్ కు పుష్ చేయాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే జిల్లా పౌర సరఫరాల అధికారినీ సంప్రదించాలని తెలిపారు. ఆయా ఆర్డీఓలు, సబ్ కలెక్టర్ పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వెరిఫికేషన్ చెయ్యాలని, పరిశీలన చేసిన వాటి యొక్క సంతకంతో కూడిన ప్రతులను ఉన్నతాధికారులకు సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన వారికి మార్క్ అవుట్ ఇవ్వాలని (మిగతా 2లో)



### మున్సిపల్ డంపింగ్ యార్డులో ప్రారంభమైన

# బయో మైనింగ్ మిషన్

## - ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసేందుకే ఈ బయో మైనింగ్ మిషన్

## - కామారెడ్డి పట్టణ ప్రజలకు శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విజ్ఞప్తి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని క్యాసంపల్లి డంపింగ్ యార్డులో నూతనంగా బయో మైనింగ్ మిషన్ ప్రారంభించినట్టు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ డంపింగ్ యార్డులో నూతనంగా ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి వాటిని భూమిలో, వ్యర్థాలలో కలిసి పోకుండా మళ్ళీ పునర్వియోగ ంలోకి తెచ్చే ప్రయ త్నం చేస్తున్నామని, కాబట్టి కామారెడ్డి పట్టణ ప్రజలు చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడమే కాకుండా పరిస రాలు కూడా శుభ్రంగా ఉంటాయనీ అన్నారు. బాధ్య తా యుతమైన కామారెడ్డి పట్టణ ప్రజలుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.



# నగరంలోని సమస్యలు అన్ని పరిష్కరిస్తా

## - అర్బన్ ఎమ్మెల్యే, దాన్ పాల్ సూర్య నారాయణ గుప్తా

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలోని సమస్యలన్నీ పరిశీలిస్తున్నానని, ఒక్కొక్కటిగా పరిస్కారిస్తానని అర్బన్ ఎమ్మెల్యే దాన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం 8వ డివిజన్లోని, సాయినగర్ 2, వైష్ణవి మాత కాలనీలో పర్యటించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు,డ్రైనేజీ, సమస్య కీలకంగా ఉందని, సమస్యలను వెంటనే పరిస్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ సమస్య పరిస్కారానికి కేంద్ర ప్రభుత్వ (మిగతా 2లో)



# కల్తీ కల్లు సేవించి 30 మంది అస్వస్థత

## - దర్జాగా కల్తీ కల్లు విక్రయం

## - చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

## విచ్చలవిడిగా కల్తీ కల్లు విక్రయం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో మరోసారి కల్తీకల్లు కలకలం రేపింది. కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు యదేచ్చగా విక్రయిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్లుగా తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గాంధారి మండలం గౌరారం గ్రామంలో కుస్తీ పోటీల (మిగతా 2లో)



# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కేంద్ర గ్రంథాలయం సేవలను వినియోగి ంచుకుంటున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలు, వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు. ఉద్యోగార్థులు దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్ ను సమకూర్చడంతో పాటు డిజిటల్ లైబ్రరీలో అదనపు కంప్యూటర్లను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. జిల్లా గ్రంథాలయంలో స్థలం సరిపోవడం లేదని, ఈ సమస్యను అధిగమించేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పాత డీఈఓ కార్యాలయంలోని పలు గదులను రీడింగ్ రూమ్ గా వినియోగించుకోవడం జరుగుతోందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారి కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, తదితరులు చొరవ చూపి గత నెలలో మధ్యాహ్న భోజన సదుపాయం సమకూర్చడం అభినంద నీయమని అన్నారు. జిల్లా గ్రంథాలయం సేవలను వినియోగించుకుని ఇటీవలే సుమారు 160 మంది వరకు యువతీ యువకులు పోటీ పరీక్షలలో ప్రతిభను చాటి వివిధ శాఖలలో ప్రభుత్వ కొలువులు సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మంరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, యువతీ, యువకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, అధికారులు, సిబ్బంది రాజారెడ్డి, నరేష్ రెడ్డి, తారకం, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులను అధికారులు పరిశీలించాలి

(మొదటి పేజి తరువాయి)

తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు చేసుకోలేని నిరుపేద కుటుంబాలకు స్వయం సహాయక బృందాల నుండి రుణాలు ఇప్పించాలని తెలిపారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారుల రీమార్కులు పంచాయతీ కార్యదరు ్శలు నమోదు చేయాలని తెలిపారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించుకున్న వారి రిపోర్టులు, ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయాలని, మొదటి దశ క్రింద నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు సమర్పణలు దరఖాస్తు దారులకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను తహసీల్దార్లు వెంటనే పరిశీలన చేసి సర్టిఫికెట్స్ అందించే ఏర్పాటు చేయాలని, ఇప్పటివరకు పెండింగులో ఉన్న వాటికి వెంటనే సర్టిఫికెట్స్ అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. ధరణీ లో పెండింగులో ఉన్న వాటిని పరిశీలించి పుష్ చేయాలని, ఫార్వర్డ్ చేసిన వాటి ఫైల్స్ ను పంపించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు దారులు పలు సమస్యలకు జిల్లా కేంద్రం నకు సంప్రదిస్తున్నారని, ప్రతీ మండ లంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిం దని, అట్టి హెల్ప్ డెస్క్ ద్వారా సమస్యలు నివృత్తి చేయాలని తెలిపారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు హార్డ్ కాపీలను ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాల యంలో సమర్పించాలని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారు లు మండలాల్లో పర్యటించి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 15 వ తేదీ నుండి వెరిఫికేషన్ ప్రారంభించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫ ౯న్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, ఆర్డీఓ వీణ, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పలు శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య మోర్తాడ్**



డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చుకో వాలంటే ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కార్యక్రమంలో భాగస్వాములైనప్పుడే నేటి యువతను కాపాడుకోగలమని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన దేశానికి మత్తు పదార్థాలను సరఫరా చేస్తూ, యువతను మత్తులోకి దింపి, వారి భవిష్యత్తును నాశనం చేసే కుట్ర జరుగుతుంద న్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద దేశంగా ఆవిర్భవించబోతున్న మన భారతదేశంలో మాదకద్రవ్యాలను విచ్చలవిడిగా సరఫరా చేస్తూ, ముఖ్యంగా యువతను ఆకర్షించి మత్తు పదార్థాలకు అలవాటు చేస్తున్నారన్నారు. ఈ అలవాటు వల్ల యువత మానసికంగా, శారీరకంగా దెబ్బతింటున్నారన్నారు. అసాంఘిక కార్యకలాపాలను రుసికొలుపుతున్నారన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను టార్గెట్ చేస్తూ మత్తు పదార్థాల సరఫరా చేయడంతో వినియోగిస్తున్న యువత జైలు పాలు అవుతున్న సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని అవగాహన కల్పిస్తూ, వారిని మార్చే ప్రయత్నం చేయాలని పెద్దన్న కోరారు. ఇదిలా ఉండగా నార్కో టెర్రరిజం దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు యాంటీ డ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్స్ ఎం. రాజయ్య, సభ్యులు డాక్టర్ పి. బ్యుల, డాక్టర్ బి. అర్చన, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మర్రిపల్లి భూపతి, అకాడమీ కోఆర్డినేటర్ యు. దశరథ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన కుమ్మర సంఘం అధ్యక్షుడు

**సూర్య నాగిరెడ్డిపేట్**



ఎల్లారెడ్డి డిఎస్పీగా ఇటీవలే నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస రావును బుధవారం నాగిరెడ్డిపేట్ మండలం కుమ్మర సంఘం అధ్యక్షులు కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ మధు. మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు ఎల్లారెడ్డి లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన కో

## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

**సూర్య - బాన్సువాడ**



శ్రీరామనవమి ఉత్సవాలను పురస్క రించుకొని గ్రామాల్లో కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. బాన్సువాడ మండలం హనుమా జీపేట గ్రామంలో బుధవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో పాల్గొనడానికి బాన్సువాడ నియో జకవర్గం తో పాటు మహారాష్ట్ర ప్రాంతం నుంచి మల్లయోధులు తరలి వచ్చారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోటీలో రసవం తరంగా సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 10 తులాల వెండి కడి యాలు, ఆఖరి కుస్తీ పోటీ 3000 రూపాయలు అందజేశారు. పోటీలను తిలకించడానికి గ్రామస్తులతో పాటు, బాన్సువాడ నియోజకవర్గ మండలాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విజేతలకు గ్రామ మాజీ సర్ప ంచ్ బోనాల సుభాష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బోనాల సాయిలు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అక్బర్, రంగరిగారి సంజీవులు, ప్రవీణ్ గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీరామ్, సంగమేశ్వర్, జర్నలిస్ట్ పోశిరాం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో నే ధాన్యం విక్రయించాలి

**- పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్**

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలం లోని గాలిపూర్, గిర్ని తండాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ధాన్యం తూకమైన రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ అవుతాయన్నారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్, మండల ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారిని నవ్య, ఏఈఓ రేణుక, సీసీ విటల్, లతోపాటు ఆయా గ్రామాల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నగరంలోని సమస్యలు అన్ని పరిస్కరిస్తా

(మొదటి పేజి తరువాయి)

నిధులతో పనులు ప్రారంభమయ్యాయని చేప్పారు. అలాగే డివిజన్ వాసులకు ఆహ్లాధకరమైన పార్క్, ఓపెన్ జిమ్, నిర్మాణం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ జయ కుమార్, ఏ ఈ భూమేష్, వెష్ణవి మాత ప్రసిడెంట్ ఇ.గంగారాం, సెక్రటరీ మనోహర్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్గుల్ లో ఇంటింటికి తిరుగుతూ జై బాపు, జై భీమ్ జై సంహిదాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు"జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని గ్రామంలో ఈంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రజలను చైతన్యవంతం చేస్తూ గాందేయ మార్గంలో ఈకార్యక్రమము చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిమ్మ మోహన్ రెడ్డి. రవితేజ గౌడ్ .కొలిమి భీమ్ రెడ్డి. రాజా గౌడ్. భీమనిబాల రాజ్. శంకర్ గౌడ్. తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆస్తి కోసం తమ్ముని హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆస్తికోసం తమ్ముని హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ఫస్ట్ క్లాస్ మేస్టేట్ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పు చెప్పారు. జిల్లా ఎస్పీ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పిట్లం కు చెందిన షాదుల్ గ్రామంలో గల వెయ్యి గజాల ప్లాటు తన వాటా ఇవ్వాలని తన తల్లి సబ్వేరా బేగంతో తరచుగాగొడవ పడతాడు. తల్లితొ గొడవ పడవద్దని షాదుల్ కు ఆయన తమ్ముడు ముజీబ్ సర్ది చెప్పేవాడు ప్లాట్ విషయంలో అడ్డువస్తున్న ముజీబ్ ను చంపాలని శాదుల్ నిర్ణయించుకున్నాడు. 2021 మే 14 రోజున రంజాన్ సందర్భంగా ఇంటికి వచ్చిన ముజీబ్ ను షాదుల్ కత్తితో పొడిచి చంపాడు. ఈ కేసులో సాక్ష్య దారాలను నేరస్తుడు షాదుల్ పై కోర్టులో సాక్షాదారులతో సమర్పించడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి సాక్షదారులను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగిందని న్యాయమూర్తి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ నిందితునికి జీవిత ఖైదీలతో పాటు 5000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినారు పోలీసుల తరఫున వాదనలు వినిపించిన పీపీలు దామోదర్ రెడ్డి, సూర్యప్రసాద్,,ఈ కేసును సరియోగు పద్ధతిలో విచారణ చేసినప్పటికీ బాన్సువాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై రంజిత్ ప్రస్తుత బాన్సువాడ సిఐ రాజేష్ ఎస్సై రాజు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై మురళి సిడిఓ కిషన్ గార్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## కల్తీ కల్లు సేవించి 30 మంది అస్వస్థత

(మొదటి పేజి తరువాయి)

సందర్భంగా మంగళవారం గ్రామస్తులు కొందరు కళ్ళు సేవించారు వారిలో 30 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది కళ్ళు దుకాణం పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు కల్లు తాగిన బాధితులు వింతగా ప్రవర్తిస్తున్నారు వీరిలో నిజాంబాద్‌లోని డి ఎడిషన్ సెంటర్ కు తరలించారు కళ్ళు తాగి అనారోగ్యానికి గురై బాన్స్వాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరవం గ్రామానికి చెందిన ఐదుగురిని ఎల్లారెడ్డి ఆర్డీవో బుధవారం పరామర్శించారు. కల్తీకల్లు విక్రయిస్తున్న యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కల్తీ కల్లులో మత్తు పదార్థాలు జోరుగా కలిపి విక్రయిస్తుండడంతో మోతాదుకు మించి కలపడంతో కళ్ళు సేవించిన వారు వింతగా ప్రవర్తి స్తుందడడం డాక్టర్లకి అంతుపట్టడం లేదు. గత వారంలో బాన్సువాడ దుర్కి బీర్కూర్ నస్రుల్లాబాద్ మండలాలలో కల్తీ కళ్ళు సేవించి ఈ మధ్యనే 15 మంది తీవ్ర అస్వస్థతకు గురైన అయిన సంగతి విషయం విధితమే. ఈ సంఘటన మర్చిపోకముందే గాంధారి మండలంలో గౌరారం గ్రామంలో సంఘటన చోటు చేసుకోవడం కలకలం సృష్టిస్తుంది దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిందితులపై కఠిన చట్టాలతో శిక్షించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి

## -తస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉప్పునూతల నాగరాజ్ గౌడ్ ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని వాణి విద్యాలయం హైస్కూల్ లో పాఠశాల ఆవరణంలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పల్ ఉప్పునూతుల శ్యామ్ రాజ్ అధ్యక్షతన జరిగి న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ డాక్టర్ ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం డాక్టర్ నాగ రాజ్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్ర మాలలో కూడా పాల్గొని శారీర, మానసిక ఆనందాన్ని పొందాలని అన్నారు. విద్యార్థులు




చదువులో, క్రీడల్లో బాగా రాణించి తల్లిదండ్రులకు, తమ పాఠశాలకు, గ్రామానికి, మన రాష్ట్రానికి, తద్వారా మన దేశానికి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి విద్యార్థి తమకు సాధ్యమైనంత మేరకు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం అనంతరం ప్రముఖ మెజీషియన్ సంతోష్ తన మ్యాజిక్ కార్యక్రమాలతో పిల్లలని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అలరించారు. నర్సరీ విద్యార్థుల నుండి మొదలు అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు వివిధ సినిమా, ఫోక్ పాటలపై డాన్స్ లు చేసి అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ నాగరాజ్ గౌడ్ ఉప్పునూతుల, పాఠశాల గౌరవ అధ్యక్షురాలు లక్ష్మమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ శ్యామ్ రాజ్ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉప్పునూతుల శ్రీదేవి, పాఠశాల డైరెక్టర్ నిశాంత్, ఇంచార్జ్ రవికిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, సంధ్యా, స్వప్న, మహేశ్వరి, నిహారిక, మమత, రజిత, మౌనిక, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

## - ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ఆశీష్ సగ్వాన్ తెలిపారు. ప్రభుత్వ పరంగా జరిగే ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, విశిష్ట అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి



మహమ్మద్ అలీ, షబ్బీర్,లు పాల్గొంటారు గౌరవ అతిథులుగా పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కే మదన్ మోహన్ రావు,ప్రత్యేక ఆహ్వానితులు ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,తదితరులు హాజరవుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇతర అధికారుల అధికారులు అనధికారులు నాయకులు ప్రతి ఒక్కరి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**సూర్య మోర్తాడ్**



మండలం పరిధి ధర్మోరా గ్రామానికి చెందిన బాధితురాలు పత్రి సంయుక్త ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా ఆమెకు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవతో ఎల్ఓసి ఇప్పించ డం జరిగిందని కుటు ంబ సభ్యులు తెలిపారు. వివరా లు ఈ విధంగా ఉన్నాయి. ఇటీవల జరిగిన ప్రమాదం లో సంయుక్త కు తలకు తీవ్ర మైన గాయమైంది. వెం టనే కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తలకు ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు. ఆర్థిక ంగా స్తోమత లేని సంయుక్త కుటుంబ సభ్యులు బాల్కొండ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నాయ కుల సహకారంతో సంప్రదించారు. కుటుంబ పరిస్థితి ఆయనకు వివరిం చారు. ఎలాగైనా ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. వెంటనే స్పంది ంచిన సునీల్ కుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2 లక్షల 50 వేల ఎల్ఓసి ని ఇప్పించడం జరిగింది. వెంటనే స్పందించి ప్రభుత్వపరం గా ఎల్ఓసి ఇప్పించినందుకు సునీల్ కుమార్ కు సంయుక్త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మా కుటుంబ సభ్యులు ఈ సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని స్పష్టం చేశారు.

## బార్ అసోసియేషన్ ట్రెజరర్ గా సంగేపు వేణు ప్రసాద్

**సూర్య రాజంపేట**



కామారెడ్డి జిల్లా కోర్టులో మంగళవారం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ట్రెజరర్ పదవికి రాజంపేట మండలానికి చెందిన సంగేపు వేణు ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నిక చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు.అదేవిధంగా తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరేలా చూస్తానన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**సూర్య- బిక్కనూర్**




రైతులు దళారులను నమ్మి మోసపో వద్దని మండలం లోని అంతంపల్లి సింగిల్ విండోసొసై టీ చైర్మన్ వలకొ ండ వెంకటరెడ్డి చెప్పారు. బుధవారం అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ పరిధి లోని గ్రామంతో పాటు, లక్ష్మి దేవునిపల్లి గ్రామాలలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతులు పండించిన వరి ధాన్యపు గింజలు కొనుగోలు చేసేంతవరకు కొనుగోలు కేంద్రాలు ఉంటాయని, రైతులు ఆందోళన చెంద వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బంగ్లా రాజి రెడ్డి, మాజీ ఎంపీపీ నిట్టూరి కిషన్ రావు, సొసైటీ సీఈవో శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## టీజీవో నూతన డైరీ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డి లో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ చేతుల మీదుగా టీజీవో ( తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) 2025 సంవత్సర నూతన డైరీ ని ఆవిష్కరించి అందజేశారు. అధ్యాపకులు సమన్వయంతో పనిచేసి కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య, వార్షిక సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వప్రసాద్ , డాక్టర్ జి. శ్రీనివాసరావు,డాక్టర్ రాజ్ గంభీరావు, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే

### - తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**



గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరుగుతున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్లీనరీ సమావేశాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం పాల్గొన్నారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గార్ల అధ్యక్షతన జరుగుతున్న సమావేశాల్లో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం, పునరుద్ధరణ లక్ష్యంగా జరుగుతున్న ఏఐసీసీ ప్లీనరీ సమావేశాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారితో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. వీరితోపాటు చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**సూర్య,లింగంపేట్**



నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై లింగంపేట్ సబ్ స్టేషన్ లో పరిష్కార వేదిక సిజిఆర్ఎఫ్ -2 ఏర్పాటు చేసిన్నట్లు ఏడి మల్లేష్ తెలిపారు. లింగంపేట్, శెట్పల్లసంగారెడ్డి, గాంధారి, సర్వాపూర్,సెక్షన్లకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చున్నారు.ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉదయం 10:30 నుండి మధ్యానం 1:00 వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.ఇట్టి పరిష్కార వేదికకు ముఖ్య అతిథిగా నిజామాబాద్ సీజిఆర్ఎఫ్ -2 ఛైర్మెన్ శ్రీ ఎరుకల నారాయణ, కమిటి సభ్యులు సలంద్ర రామకృష్ణ,లకవత్ కిషన్,సీజిఆర్ఎఫ్ ఫోర్త్ మెంబర్ మరిపల్లి రాజగౌడ్,డీఈ విజయసారధి పాల్గొంటారన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాకు విశేష స్పందన

**సూర్య బిచ్కుంద**




కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు ఈరోజు నిర్వహి ంచిన జాబ్ మేళాకు పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత తృతీయ సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు. ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు మోహన్ మరియు బ్రహ్మానంద రెడ్డి లు పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఫలితాలను త్వరలో తెలియజేస్తామన్నారు కళాశాల ప్రిన్సిపాల్ కె .అశోక్ మాట్లాడుతూ ఎంఎస్ఎన్ (యం యస్ ఎన్)కంపెనీతో ఏం ఓ యు(యం ఓ యు) కుదుర్చుకున్నామని ప్రతి ఏటా జాబ్ మేళా నిర్వహిస్తామని తెలియజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ బాబు , రసాయన శాస్త్ర అధ్యాపకులు టి.సంతోష్,ఆర్.హన్మండ్లు అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం ప్రియులకు-ప్రభుత్వం గుడ్ న్యూస్

**సూర్య - మోపాల్**




రాష్ట్రంలో మద్యం సేవించే ప్రియులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో కొత్త మద్యం బ్రాండ్లు రానున్నాయని, రాష్ట్రంలో మద్యం సరఫరా చేసే ందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు అబ్కారీశాఖ అధికారులు తెలిపారు.ఇందులో 331రకాల ఇండియన్ బ్రాండ్లు, 273 ఫారిన్ బ్రాండ్లు, ఉన్నాయని ఎక్సైజ్ శాఖ వివరించింది. 45 పాత కంపె నీలు, 218 కొత్త బ్రాండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దరఖాస్తులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వం అమోదిస్తే విక్రయాలు ప్రారం భం కానున్నాయి. అయితే త్వరలోనే ఈ పక్రియ పూర్తయ్యే అవకాశం ఉన్న ట్లు సమాచారం ఏది ఏమైన వేసవిలో మద్యం ప్రియులకు చల్లటి వార్త రావడం సంతోషమే.

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కృషితో

# సీసీ రోడ్డుకు నిధులు మంజూరు

### -పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి కృషితో సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు అయ్యాయని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ అన్నారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద పది లక్షల రూపాయల



వ్యయంతో సి సి రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో అవసరం ఉన్న చోట గుర్తించి సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు నియోజక వర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ఆకాష్, గంగి రమేష్, సాయ గౌడ్,కాశయ్య, తోటరాజు, రాములు, లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐకెపి కార్యాలయంలో సెర్ప్ ఆడిట్ కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో బుధవారం ఆర్థిక సంవత్సర సెర్ప్ ఆడిట్ కార్యక్రమాన్ని ఆడిట్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సరంలో మహిళా సమైక్య సభ్యులకు బ్యాంకు లింకేజీ ద్వారా అందజేసిన రుణాల వివరాలను, రికవరీ చేసిన రుణాల వివరాలను సేకరించారు. మండలంలో 100% బ్యాంకు లింకేజీ రుణాలు అందజేయడం జరిగిందని ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ తెలిపారు. రుణాల రికవరీలో మండలం ముందంజలో ఉండడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షు డిగా నియమితులైన సందర్భంగా బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ నంద రమేష్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితులవడం అభినందనీ యమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డప్పు రవి, చంద్రం ఉన్నారు.

## ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపం

**సూర్య - బాన్సువాడ**



ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే పేదల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ యెండల లక్ష్మీనారాయణ ఆరోపిం చారు. బాన్సువాడ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్తీ కల్లు బాధితులను బుధవారం మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షుడు నీలం రాజులుతో కలిసి పరామర్శించారు. కల్తీ కల్లు వ్యాపారులు ప్రజల ప్రాణాల తో చెలగాటమాడుతుంటే ఎక్సైజ్ శాఖ, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచి ంచారు. వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. బాధితులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని, కోలుకుంటారని అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మీ నారాయణ, కోణాల గంగారెడ్డి, శ్రీనివాస్, శంకర్ గౌడ్, చిదుర సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్య- బిక్కనూరు**



పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని కంచర్ల గ్రామంలో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూత్వ పోరాట యోధుడు అలే నరేంద్ర

### -మండల బిజెపి అధ్యక్షుడు క్రాంతి

**సూర్య,లింగంపేట్**



ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన ఘనత ఆలే నరేంద్రదని లింగంపేట్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ నాయకులు ఆలే నరేంద్ర వర్ధంతిని జరుపుకున్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన రాజకీయాల్లో శాసించే వ్యక్తిగా ప్రజల కోసం పోరాడే శక్తిగా నిలబడిన వ్యక్తి ఆలే నరేంద్ర అన్నారు. హిందుత్వమే ఊపిరిగా కషాయమే ప్రాణంగా పాత బస్తి అరాచక శక్తుల పాలిట సింహ స్వప్నమై నిలిచాడని పేర్కొన్నారు.అయోధ్య ఉద్యమంలో కరసేవకులకు నాయకత్వం వహించి నాటి చరిత్ర వారిదని కొనియాడారు.రాజకీయ జీవితంలో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు లింగంపేట మండలంలో ప్రతి పల్లెకు రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేసినటువంటి గొప్ప వ్యక్తి ఆలె నరేంద్ర అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు,బిజెపి సీనియర్ నాయకులు వడ్ల రామచంద్రం,మండల యూబీసీ మోర్చా అధ్యక్షుడు అంద్యాల ఉదేశ్,మండల ప్రధాన కార్యదర్శులు విష్ణు, సుభాష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజరాం బాలయ్య,భూత అధ్యక్షులు రాజరాం సురేష్,సంతోష్,అనిల్, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని బంజారా తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాన్సింగ్ కుమార్తె వివాహ వేడుకలకు బుధవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు,సంతోష్ గౌడ్ ,వంశీకృష్ణ గౌడ్,బాబురావు,బన్సీనాయక్, ప్రకాష్, తదితరులు ఉన్నారు.

## గోర్గల్ లో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ యాత్ర

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గోర్గల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ ల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సమిదాన్ అభియాన్ యాత్ర నిర్వహించారు. యాత్రలో భాగంగా గోర్గల్ గ్రామం లో బుధవారం ర్యాలీ నిర్వహిం చారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ ర్యాలీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాపండరి, బాల్ సాయిలు, లతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉత్తమ గ్రామపంచాయతీని

## సందర్శించిన ఉత్తర ప్రదేశ్ ప్రతినిధుల బృందం

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని ఉత్తమ గ్రామపంచాయతీ అయినటువంటి రైతు నగర్ గ్రామాన్ని బుధవారం రోజు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల బృందం సీడీపీఏ అనిల్ కుమార్ ఆధ్వర్యములో గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు మరియు పథకాల పైన అధ్యయనం చేశారు. గ్రామంలో అమలవుతున్న పథకాల గురించి అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఎల్ పిఓ సత్యనారాయణ రెడ్డి,ఇంచార్జి ఎంపీడీవో భాను ప్రకాష్, ఎంపీ ఓ మెహబూబ్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో పోషన పక్షం కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు పోషణ పక్షం కార్యక్రమాన్ని స్థానిక అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భం దాల్చిన నుండి రెండున్నర సంవత్సరాల వరకు స్త్రీలు తీసుకోవలసిన అనుబంధ పోషకాహారం మరియు జాగ్రత్తలు ఆరోగ్య పరీక్షలపై ప్రాముఖ్యతను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి గర్భిణీ స్త్రీలకు తెలియజేశారు. అలాగే ప్రసవం అనంతరం ముర్రుపాల ప్రాముఖ్యత మరి యు బాలింతలు ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు పాత్రను ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎం ఆశా వర్క ర్లు ఆయాలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్ నగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిట్లం వ్యవసా య మార్కె ట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ లు బుధవారం ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రం ఐకెపి డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగనుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. సన్న వడ్లకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ను ప్రభుత్వం ఇస్తుం దన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజా పండరి, బాల్ సాయిలు, బ్రహ్మం, చాంద్ పాషా షాదుల్లా, ఏం సాయిలు, సాయిబాబు ,ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, ఐకెపిసిసి శ్రీకాంత్, గ్రామ సంఘం అధ్యక్షురాలు, డ్వాక్రా సంఘాల మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు

**సూర్య మోర్తాడ్**



మండలం పరిధి తిమ్మాపూర్, వడ్యాట్ గ్రామాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహి ంచినట్లు సూపర్వైజర్ మంజుల తెలిపారు. కార్యక్రమం అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బుధవారం రెండు గ్రామాల్లో ఆహార నియమాలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషకాహారాలపై అవగాహన కల్పించడం జరిగిం దన్నారు. కాగా గర్భిణీ స్త్రీలు 1000 రోజులపాటు తీసుకోవలసిన జాగ్ర త్తలు, అధిక శాతం ఆకు కూరగాయలు తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు కలిగే లాభాల పై వివరించడం జరిగిందన్నారు. దీనివల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా బలంగా ఉండాలంటే ఆకుకూరలైన పాలకూర, తోటకూర, పండ్లు, ఐరన్ కు సంబంధించిన ఆహారం తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. ఈ విధమైన ఆహార నియమాలు ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే పూర్తి ఆరోగ్యకరంగా బిడ్డకు జన్మనిచ్చే అవకాశాలు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి, వనిత, లక్ష్మి, వడ్యాట్ గ్రామ అంగన్వాడీ టీచర్స్ కవిత, శోభ, ఆశ వర్కర్స్ మమత బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

# వీడీసీ అక్రమ కార్యకలాపాలపై ఉక్కు పాదంతో అణిచివేస్తాము

## - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

సూర్య - మోపాల్



నిజామాబాద్ జిల్లాలో 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న విలేజ్ డవలప్‌మెంట్ కమిటీ (వీడీసీ) రోజు రోజుకు వీరి ఆగడాలు ఎక్కువైనాయి. ఈ లాంటి వారి పై ఉక్కు పాదం మోపి ప్రజలను రక్షిస్తామని కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సహాయ సహకారాలు పొందకుండా తమ గ్రామ అవసరాలు తీర్చుకోవడానికి ఏర్పాటు చేసిందే వీడీసీ,ఈ గ్రామ అభివృద్ధి కమిటీపేరుతో అభివృద్ధి కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు,భూ తగాదాలు,వివాహ సంబంధ తగాదాలు, అన్నదమ్ముల తగాదాలు,భార్య భర్తల తగాదాల, వారిని పిలిచి, వారు ఇచ్చిన తీర్పు వినకుంటే భారీగా జూరుమాన విధించడం, జరిమానా కట్టకపోతే గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుంది.వీడీసీ చట్టాన్ని చేతులోకి తీసుకోని తీర్పు చెప్పడం, పోలీస్ స్టేషన్, అధికారుల దెగ్గరికి, న్యాయ స్థానానికి వెళ్ళితే బెదిరింపులకు పాల్పడం సర్వ సాధారణమైంది,గ్రామ అభివృద్ధి పేరుతో, బెల్ట్ షాపులు, కూల్ డ్రింక్ షాపులు,కిరాణా షాప్,కోడి గుడ్ల ధరపై వేలం వేయడం,ఎక్కువ ధర చెల్లించిన వారికి ఇవ్వడం.గ్రామములో ఎక్కడైనా పంచాయితీ నిర్వహించినప్పుడు ఇరు వర్గాలనుండి డిపాజిట్ రూపంలో డబ్బులు తీసుకోని విచ్చలవిడిగా ఖర్చులు చేయడం,గ్రామ అభివృద్ధి కమిటీ వారు చెప్పేదే శాసనము, చట్టం, అని చెప్పి ప్రజలను బ్రయబ్రాంతులకు గురి చేసి తప్పు తోవ పట్టిస్తున్నారు.భారత దేశంలో ఎ వ్యక్తి అయినాఆ చట్టాలను గౌరవించాలి,ఆ చట్టాలకులో బడి తమ కార్యకలాపాలు నిర్వహించాలి. వీడీసి వల్ల నిజామాబాద్ జిల్లా లో ప్రతి గ్రామంలో ఇబ్బంది పడ్డ వారే ఉన్నారు.విలేజ్ డవలప్ కమిటీ వలన అన్యాయానికి గురైతే, గ్రామ బహిష్కరణ జరిగితే,వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఏదైనా సమస్య ఉంటె స్థానిక పోలీస్ స్టేషన్, అధికారులను కలవాలని తెలిపారు.ఏది ఏమైన చట్ట బద్దం లేని వీడీసి ని రద్దు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# గెలుపు అవకాశాలపై ఎవరికి వారే ధీమా

సూర్య ఆర్మూర్ టౌన్



ఆర్మూర్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఈరోజు ఉపసంహరణ గడువు ముగియడంతో ఎలక్షన్ అనివార్యమైంది .ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థులుగా విజయలక్ష్మి, జక్కుల శ్రీధర్, పోటీగా ఉండడంతో ఎన్నికల హడావుడి నెలకొంది. ముఖ్యంగా ఎన్నికల్లో ఎవరికి వారే గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే జక్కుల శ్రీధర్ గత 27 సంవత్సరాల నుండి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ న్యాయ సేవలు అందించడంలో ముందున్నానని తన గెలుపు అనివార్యమైందని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. అలాగే ఇటు ఎన్నికల్లో జక్కుల శ్రీధర్ కు ప్రధాన ప్రత్యర్థులైన విజయలక్ష్మి కూడా గెలుపు బావుటా ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేస్తుంది. బార్ అసోసియేషన్ ఎన్నికలను ఏకగ్రీవం చేయడానికి న్యాయవాద పెద్దలు ప్రయత్నం చేసినప్పటికిని ప్రయత్నాలు విఫలమయ్యాయి. అందుకే ఎన్నికల అనివార్యమైనట్టు తెలిసింది. ఇట్టి ఎన్నికల్లో నా గెలుపు ఖాయమని జక్కుల శ్రీధర్ బీమా వ్యక్తం చేస్తూ న్యాయవాద ఓటర్లను ప్రసన్నం చేసుకొనుటలో ముందంజలో ఉన్నట్టు తెలిపారు. ఏది ఏమైనా ఇట్టి పోటీల్లో ఎవరు గెలుస్తారని సంశయంగా మారింది.



# పభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలి

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్

సూర్య,లింగంపేట్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ రైతులకు సూచించారు. బుధవారం లింగంపేట్ మండలం లోని అయ్యపల్లి, మెంగారం,గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మంచి గిట్టుబాటు ధర అందిస్తుందని అన్నారు.వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోపాల్, పూల్ సింగ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరత్ నాయక్,అయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శంకరప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి మల్లయ్య,శంకర్,రైతులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేస్తున్న ఎమ్మెల్యే మదన్

### - టిపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్

సూర్య,లింగంపేట్

ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ నెరవేరుస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని టిపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్ అన్నారు.ఆయన బుదవారం విలేకరులకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు లింగంపేట్ మండలం లోని వివిధ గ్రామాల్లో మూడు కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు.లింగంపేట్ టౌన్ కోటి పది లక్షల రూపాయల సిసి రోడ్డు పనులు, లింగంపేట్ మండల కేంద్రంలో కల్వర్ట్ నిర్మాణానికి 49 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశారన్నారు .లింగంపేట్ పోస్ట్ ఆఫీస్ నుండి పెద్దమ్మ గుడి ఆలయం వరకు రోడ్డు మంజూరి చేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో మంచినీటి సౌకర్యం కొరకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో ప్రతి గ్రామములో బోర్లు వేయించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న నాగన్న మెట్ల బావికి ప్రత్యేక నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .ప్రభు స్వామి గుడికి కోటీ రూపాయలతో రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ ఆఫ్రోజ్, కాంగ్రెస్ నాయకులు ఎల్లమయ్య,దూరిశెట్టి అశోక్,కౌడ రవి, మాజీ ఎంపీటీసీ ఏదుల్,మార్గం సాయిలు తదితరులు ఉన్నారు.

# ఆరుగాలం కష్టపడిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దు.

### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ ఏగుల నర్సింలు,..!



సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని బిక్కనూర్,శివాపూర్,మీసన్ పల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం , పిఎసిఎస్ చైర్మన్ ఏగుల నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకొని మోసపోవద్దని,ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం విక్రయిస్తే మధ్యవర్తులు, దళారులు రైతులను మోసం చేసే అవకాశం ఉంటుందని,ఎటువంటి మోసాలకు గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సభ్యులు మర్రి ప్రకాష్, సాయిలు, నాగం గోపికృష్ణ, సుఖేందర్ రెడ్డి, ఏఈఓ ముఖిద్, సీఈవో విశ్వనాథం, సొసైటీ సిబ్బంది బంకంటి సత్యం, మల్లేష్, దాసు తో పాటు గ్రామాల రైతులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక..!

### - లైన్ క్లియర్ యాప్ ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు.

### - విద్యుత్ డి ఈ విజయ సారథి

సూర్య ఎల్లారెడ్డి

లైన్ క్లియర్ యాప్ ద్వారా ప్రమాదాల నివారణ కొరకు దోహద పడుతు ఒదని ఎల్లారెడ్డి ట్రాన్స్ కో డి ఈ విజయసారథి అన్నారు ,బుధవారం విద్యుత్ కార్యాలయంలో డివిజన్ కు సంబంధించిన ఏఈ,లు, లైన్మెన్, జూనియర్ లైన్మెన్, వర్క్ ఇన్స్పెక్టర్లకు లైన్ క్లియర్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసు కొచ్చిన యాప్ లో విద్యుత్ సరఫరా కు సంబంధించి వివరాలను వెంట వెంటనే యాప్ లో నమోదు చేస్తే ప్రమాదాలు తగ్గి అవకాశం ఉంటుందని తెలిపారు ఆయనతోపాటు టెక్నికల్ డిఇ ప్రభాకర్ రావు, ఏడిఈ మల్లేష్, టెక్నికల్ ఏఈ రమణ చారి, గంగాధర్, లైన్మెన్ శశికాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్

సూర్య, నాగిరెడ్డిపేట్



యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎల్లారెడ్డి నియోజకవర్గ యువతి యువత సద్వినియోగం చేసుకో వాలని బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు ఏప్రిల్ 14 న ముగియనుండడంతో అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఈబీసీ/ఈ డబ్ల్యూ ఎస్ ,వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిపించనున్నట్లు ఆయన తెలిపారు.దరఖాస్తుదారులు జాగ్రత్తగా పరిశీలించి తమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాలన్నారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాల నివృత్తి కోసం మండల పరిషత్ కార్యాలయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# దళారులకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దు.

### - మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుందిగళ్ళ నర్సింలు

సూర్య నాగిరెడ్డిపేట్

దళారులకు దాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దని మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుందిగళ్ళ నర్సింలు అన్నారు. బుధవారం మాల్ తుమ్మెద సొసైటీ డైరెక్టర్లు, రైతులతో కలిసి మాల్ తుమ్మెద సొసైటీ పరిధిలోని మాల్ తుమ్మెద, గోలి లింగాల్, లింగంపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ నరి ధాన్యానికి క్వింటాల్ కు 2320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు 2300, సన్న రకం వరి ధాన్యానికి 2320 తో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కృష్ణవేణి రాజారెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు గుర్రాల సిద్దయ్య, రామ కిష్టయ్య, సీఈఓ సందీప్ రైతులు పాల్గొన్నారు.



ఆలయ ధర్మకర్తలైన సిద్ధి వంశీయుల ఆధ్వర్యంలో వేద పండితుడు ప్రణయ్ జోషి చేతుల మీదుగా

# వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణం..!

**- భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సిద్ధి వంశీయుల పరివారం...!**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో సత్యభామ, రుక్మిణి దేవి సహిత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా సిద్ధి వంశీయుల కుమారులు శ్రీకృష్ణుడిని పెళ్లి కుమారుడిగా. రుక్మిణి దేవి, సత్యభామలను పెళ్లి కుమార్తెలను చేశారు. అనంతరం స్వామివారు తన దేవేరులతో కలిసి



సిద్ధి వంశీయుల ఇంటి నుండి మేళతాళాలతో పల్లకిలో ఊరేగుతూ గ్రామోత్సవం జరిపించారు. అనంతరం మండపం వద్ద వేద బ్రాహ్మణుత్తములచే వేదమంత్రాలతో కళ్యాణ క్రతువుని నిర్వహించారు. విష్వక్సేన పూజ పుణ్యాహవాచనం లగ్నాష్టకం చూర్ణిక మహా సంకల్పం తదితర వేదమంత్రాలతో మాంగల్య ధారణ గావించారు. కన్నుల పండువగా వేణుగోపాల స్వామి కళ్యాణం.. దేవేరులతో కలిసి ఊరేగిన శ్రీకృష్ణుడు పట్టణంలో ఉన్న స్వయంభు, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాలస్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి వేణుగోపాలస్వామి మహిళా భక్తలు పూజా కార్యక్రమాలను సిద్ధి వంశీయులు , సిద్ధి రామ కిషన్ గుప్తా, సిద్ధి రాజేశ్వర్ గుప్తా, సిద్ధి శంకర్ గుప్తా ల కుమారులు సిద్ధి చక్రధర్ గుప్తా దంపతులు, సిద్ధి



గంగా ప్రసాద్ గుప్తా దంపతులు, సిద్ధి శ్రీధర్ గుప్తా దంపతులు, సిద్ధి భైరవ ప్రసాద్ గుప్త దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో మధ్యాహ్నం కళ్యాణ మహోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి నిర్వహించారు.



## జలాల్ పూర్ గ్రామంలో ఘనంగా కుస్తీ పోటీలు

**- మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తరలివచ్చిన మల్లయోధులు**

**సూర్య నాగిరెడ్డిపేట**

ఉగాది, శ్రీరామనవమి పండుగలను పురస్కరించుకొని మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో బుధవారం మత్తడి పోచమ్మ ఆలయం వద్ద ఘనంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. ప్రాచీన సాంప్రదాయాలకు అతీతంగా ఈ కుస్తీ పోటీలు ఎంతో సంబరంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు ఏర్పాటు చేయగా, ఈ కుస్తీ పోటీలను తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుస్తీ పోటీలలో మహారాష్ట్ర బిచ్కుంద ప్రాంతాలకు చెందిన మల్ల యోధులు ఆసక్తి చూపించారు. కుస్తీ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతి తో ఘనంగా సత్కరించారు. చిట్ట చివరి కుస్తీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి 3500 రూపాయలు నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ, నాయకులు గోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఒకరి అదృశ్యం

**సూర్య మాక్లూర్**

మండలంలోని మాణిక్ భండారు గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్ఐ రాజశేఖర్ బుధవారం తెలిపారు.వివరాలిలా ఉన్నాయి.గ్రామానికి చెందిన మామిడి శ్రీను మేస్త్రీ పని చేస్తూ జీవిస్తుంటాడు.ఈ నెల 4వ, తేదీన ఇంట్లో మేస్త్రీ పనికి వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదు.బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు పిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## కొండగట్టుకు పాదయాత్ర చేస్తున్న హనుమాన్ మాలదారుడు

**సూర్య, నాగిరెడ్డిపేట్**




హనుమాన్ మాలదారులు మంగలి యాదగిరి, బాల్ లింగం మహేష్ స్వాములు నాగిరెడ్డిపేట మండలం చీనూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. హనుమాన్ మాలధారణ చేపట్టి 41 రోజులపాటు హనుమాన్ మండల దీక్షలో ఉండి, 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్దకు నాలుగు రోజుల పాటు పాదయాత్ర చేసి హనుమాన్ జయంతి రోజున మండల దీక్షను విరమించనున్నట్లు మంగలి యాదగిరి స్వామి తెలిపారు.

## గర్గుల్ లో ఇంటింటికి తిరుగుతూ జై బాపు, జై భీమ్ జై సంహిదాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు"జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని గ్రామంలో ఈంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రజలను చైతన్యవంతం చేస్తూ గాందేయ మార్గంలో ఈకార్యక్రమము చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిమ్మ మోహన్ రెడ్డి. రవితేజ గౌడ్ .కొలిమి భీమ్ రెడ్డి. రాజా గౌడ్. భీమనిబాల రాజ్. శంకర్ గౌడ్. తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆస్తి కోసం తమ్ముని హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆస్తికోసం తమ్ముని హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ఫస్ట్ క్లాస్ మేస్టేట్ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పు చెప్పారు. జిల్లా ఎస్పీ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పిట్లం కు చెందిన షాదుల్ గ్రామంలో గల వెయ్యి గజాల ప్లాటు తన వాటా ఇవ్వాలని తన తల్లి సబ్వేరా బేగంతో తరచుగాగొడవ పడతాడు. తల్లితో గొడవ పడవద్దని షాదుల్ కు ఆయన తమ్ముడు ముజీబ్ సర్ది చెప్పేవాడు ప్లాట్ విషయంలో అడ్డువస్తున్న ముజీబ్ ను చంపాలని శాదుల్ నిర్ణయించుకున్నాడు.2021 మే 14 రోజున రంజాన్ సందర్భంగా ఇంటికి వచ్చిన ముజీబ్ ను షాదుల్ కత్తితో పొడిచి చంపాడు. ఈ కేసులో సాక్ష్య దారాలను నేరస్తుడు షాదుల్ పై కోర్టులో సాక్షాదారులతో సమర్పించడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి సాక్షదారులను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగిందని న్యాయమూర్తి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ నిందితునికి జీవిత ఖైదీలతో పాటు 5000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినారు పోలీసుల తరఫున వాదనలు వినిపించిన పీపీలు దామోదర్ రెడ్డి, సూర్యప్రసాద్,,ఈ కేసును సరియోగు పద్ధతిలో విచారణ చేసినప్పటికీ బాన్సువాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై రంజిత్ ప్రస్తుత బాన్సువాడ సిఐ రాజేష్ ఎస్సై రాజు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై మురళి సిడిఓ కిషన్ గార్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

**సూర్య - బాన్సువాడ**

శ్రీరామనవమి ఉత్సవాలను పురస్క రించుకొని గ్రామాల్లో కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. బాన్సువాడ మండలం హనుమా జీపేట గ్రామంలో బుధవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో పాల్గొనడానికి బాన్సువాడ నియో జకవర్గం తో పాటు మహారాష్ట్ర ప్రాంతం నుంచి మల్లయోధులు తరలి వచ్చారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోటీలో రసవం తరంగా సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 10 తులాల వెండి కడి యాలు, ఆఖరి కుస్తీ పోటీ 3000 రూపాయలు అందజేశారు. పోటీలను తిలకించడానికి గ్రామస్తులతో పాటు, బాన్సువాడ నియోజకవర్గ మండలాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విజేతలకు గ్రామ మాజీ సర్ప ంచ్ బోనాల సుభాష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బోనాల సాయిలు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అక్బర్, రంగరిగారి సంజీవులు, ప్రవీణ్ గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీరామ్, సంగమేశ్వర్, జర్నలిస్ట్ పోశిరాం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటురి వినయ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షబ్బీర్,బోజన్న,కంఠం రమేష్,కాశీరాం,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక..!

**- లైన్ క్లియర్ యాప్ ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు.**

**- విద్యుత్ డి ఈ విజయ సారథి**

**సూర్య ఎల్లారెడ్డి**



లైన్ క్లియర్ యాప్ ద్వారా ప్రమాదాల నివారణ కొరకు దోహద పడుతుందని ఎల్లారెడ్డి ట్రాన్స్ కో డి ఈ విజయ సారథి అన్నారు ,బుధవారం విద్యుత్ కార్యాలయంలో డివిజన్ కు సంబంధించిన ఏఈ,లు, లైన్మెన్, జూనియర్ లైన్మెన్, వర్క్ ఇన్స్పెక్టర్లకు లైన్ క్లియర్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ లో విద్యుత్ సరఫరా కు సంబంధించి వివరాలను వెంటవెంటనే యాప్ లో నమోదు చేస్తే ప్రమాదాలు తగ్గి అవకాశం ఉంటుందని తెలిపారు ఆయనతోపాటు టెక్నికల్ డిఇ ప్రభాకర్ రావు, ఏడిఈ మల్లేష్, టెక్నికల్ ఏఈ రమణ చారి, విద్యుత్ ఏ ఈ ఇంచార్జ్ వెంకట స్వామి,తో పాటు శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రెండు మండలాలలో చాపల మార్కెట్ ఏర్పాటు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ చేతుల మీదుగా త్వరలో ప్రారంభం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామరెడ్డి జిల్లాలోని నగర్. రథాల రామారెడ్డి లో చేపల మార్కెట్ రెండు మండలాలలో చేపల మార్కెట్లు సాంక్షన్ అయినవి ఇట్టి మార్కెట్లలో భూమి పూజ కొరకు సమయం కోరడం జరిగినది. సానుకూలంగా స్పందించి లింగంపేట్ మండలంలోని చేపల మార్కెట్ స్థలం కొరకు మరియు గాంధారి మండల oలోని చేపల మార్కెట్ స్థలం కోరడం జరిగినది.ఎమ్మెల్యే స్పందిస్తూ ఆర్డీవో గారిని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్యాశాఖ అధ్య క్షులు మోతే గాదం సత్యనారాయణ తో పాటు మోతే సెక్రెటరీ పందిరి రవి మరియు డైరెక్టర్లు పందిరి చిన్న రాములు. పందిరి అశోక్. గాదం బాలయ్య గారు. సభ్యులు భవానిపేట్ మహేష్ మరియు మల్కాపూర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మున్నూరు కాపు సంఘం దేవనపల్లి అధ్యక్షునిగా పంతులు శ్రీను సూర్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి కి సంబంధించిన కిసాన్ మున్నూరు కాపు అధ్యక్షునిగా పంతులు శీను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నం దుకు కామారెడ్డికి సంబంధించిన పట్టణ ప్రముఖులు లక్ష్మీరాజ్యం ఇతర నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంతులు శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కొరకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని అంతేకాకుండా మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు మున్నూరు కాపు సంఘం నాయకులను అందరిని కలుపుకొని ముందుకు పోతానని ఆయన తెలిపారు.

